క్లుప్తంగా

24న ఆధునిక జీవన శైలిపై సదస్సు

తెనాలి: 'ఆధునిక జీవన శైలి విధానాలు - గుండెపై దుష్ప్రభావాలు' అనే అంశంపై వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 24న ప్రత్యేక ఉపన్యాసం ఏర్పాటు చేశారు. స్థానిక కవిరాజ పార్కులో సాయంత్రం 5.30 గంటలకు జరిగే సమావేశంలో గుంటూరుకు చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ కారుమూరి శ్రీనివాసరెడ్డి ఈ అంశంపై ప్రసంగిస్తారని క్లబ్ అధ్యక్షుడు గుత్తా వెంకటరత్నం, కార్యదర్శి కడియాల రవిబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ శ్రీనివాసరెడ్డి స్వస్థలం తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపర. గుంటూరు మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్, ఎండీ చేశాక, డీఎం (కార్డియాలజీ)లో విశాఖ కేజీహెచ్‌లో, హైదరాబాద్ నిమ్స్‌లో శిక్షణ పొందారు.

మురుగు శుద్ధి వాహనాల పంపిణీ



తెనాలి: ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సహకారాన్ని మెరుగైన జీవనోపాధికి సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూలు కులాల ఆర్థిక సంస్థ సహకారంతో స్వచ్ఛత ఉద్యమ యోజన పథకం కింద సఫాయి కర్మచారీలకు ప్రభుత్వం సబ్సిడీతో మంజూరు చేసిన మురుగు శుద్ధి వాహనాలను బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే శివకుమార్ లబ్ధిదారులకు అందజేసి, వాహనాలను ప్రారంభించారు. మున్సిపల్ వాహన షెడ్డులో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, కౌన్సిలరు వీర్లపాటి విజయలక్ష్మి, లబ్ధిదారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

తుపాను బాధితులకు ఆర్థిక సాయం



తెనాలి: మానవత స్వచ్ఛంద సంస్థ చైర్మన్ డాక్టర్ కొలసాని రామ్‌చంద్ స్థానిక ఏఎస్ఎన్ డిగ్రీ కాలేజి ఆవరణలో గురువారం ఇటీవల మిచాంగ్ తుపాను కారణంగా ఆర్థికంగా నష్టపోయిన ముగ్గురికి రూ.12 వేల ఆర్థికసాయం అందజేశారు. మల్లేపెద్ది అచ్యుతరావు, శాఖమూరి వెంగయ్య, బండ్లమూడి మోహనరావుకు రూ.4 వేల చొప్పున నగదును పంపిణీ చేశారు. ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ కూరపాటి కల్యాణి, డీవీ సోమయ్యశాస్త్రి, పాపోలు వెంకటేశ్వరరావు, కె.చంద్రమౌళి, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

డైరీలు, పెన్నులు పంపిణీ



తెనాలిఅర్బన్: ఐతా నగర్‌లోని ఎస్ఎస్ఎస్ఎం స్కూల్‌లో ఎస్ఏ-1 పరీక్షల్లో ప్రతిభ చాటిన 14 మంది విద్యార్థులకు సాయిమాధవి సహకారంతో 2024వ సంవత్సరం డైరీని, పెన్నులను గురువారం పంపిణీ చేశారు. హెచ్ఎం రాజకిషోర్ మాట్లాడుతూ చదువులో విద్యార్థులను ప్రోత్సాహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయిమాధవి, బెల్లంకొండ వెంకట్, సాయిబాబా భక్తులు శాంత, శర్మ, ప్రసాద్, ఆదిలక్ష్మి, విజయసింహా, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి



తెనాలిరూరల్: రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. దుగ్గిరాల, పెదవడ్లపూడి స్టేషన్ల మధ్య పట్టాల వెంబడి మృతదేహం ఉందన్న సామాచారంతో తెనాలి జీఆర్పీ పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. సుమారు 35 ఏళ్ల వయసున్న గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది పడి ఉన్నాడు. మృతదేహాన్ని తెనాలి జిల్లా వైద్యశాలకు తరలించారు. పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టడంతో మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ధాన్యం బస్తాల చోరీ

తెనాలిరూరల్: కల్లాల్లో ఉంచిన ధాన్యం బస్తాలను గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. నేలపాడు పంచాయతీ పరిధిలో కల్లాల్లో ధాన్యం బస్తాలు ఉన్నాయి. బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు సుమారు లక్ష రూపాయలు విలువ చేసే 45 బస్తాలను ట్రాక్టర్‌లో తీసుకెళ్లారు. ధాన్యం బస్తాలు అపహరణకు గురైనట్లు గురువారం తెల్లవారుజామున గుర్తించిన రైతు శంకరరావు పోలీసులను ఆశ్రయించారు.

ఘనంగా జననేత జన్మదిన వేడుకలు

- వాడ వాడలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన సంబరాలు
- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శివకుమార్
- పేదలకు, రోగులకు అన్నదానం, దుస్తులు పంపిణీ



బోసురోడ్డులో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్, ఆర్యవైశ్యులు

తెనాలిఅర్బన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దశ, దిశ మార్చి, సంక్షేమ విప్లవం తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో బోసు రోడ్డులో సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా గురువారం నిర్వహించారు. పుట్టిన రోజు కేక్‌ను ఎమ్మెల్యే శివకుమార్ కట్ చేసి, సీఎంకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంజగన్ నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ క్లస్టర్-1 అధ్యక్షుడు మద్దాలి శేషాచలం, కౌన్సిలర్ గొడవర్తి సాయిహరేరామ్, మాజీ చైర్‌పర్సన్ అళ్ళమూరి విజయలక్ష్మీకుమారి, ఆర్యవైశ్య సంఘ నాయకులు కొల్లా గురునాథ గుప్తా, నంబూరి వీరబ్రహ్మం, చుండూరు సాయి, వుప్పల వరదరాజులు, వైఎస్సార్‌సీపీ నాయకులు బూరెల దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

- వైఎస్సార్‌సీపీ నాయకులు చుక్కా ఆనంద్‌బాబు, చుండూరు వెంకటేశ్వరరావు సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా వైద్యశాలలోని రోగులకు పండ్లు, రొట్టెలను ఎమ్మెల్యే శివకుమార్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గోగిరెడ్డి మానసరెడ్డి, దర్శి సువర్ణరావు, మోపర్తి డేనియల్, పల్లె శామ్యూల్, పిరాజారత్నం, బి.సుబ్బారావు, టి.విజయ్, మంగా రాధయ్య, వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి, తదితరులు పాల్గొన్నారు.
- ఏపీ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలను రామలింగేశ్వరపేటలో ఘనంగా నిర్వహించారు. కేక్‌ను ఉద్యోగులు కట్ చేసి, సీఎం జగన్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అసోసియేషన్ నాయకులు ఆర్.వంశీకిరణ్, పి.వీరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తమ జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి సీఎం జగన్ అని కొనియాడారు. ఆయనకు ఎప్పుడు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.నరేష్, ఎ.నాగార్జున, ఎం.శేషుబాబు, షేక్ మున్నీసా బేగం, బి.సతీష్, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తెనాలిటౌన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 51వ జన్మదినోత్సవ వేడుకలను గురువారం రూరల్ మండలం గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. కఠెవరంలోని మర్లమ్మగుడి సెంటర్‌లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యురాలు పిల్లి ఉమాప్రణతి జన్మదిన కేక్ కట్ చేశారు. మాజీ సర్పంచ్ గంపల శివనాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు మైలా భానుప్రసద్, మాజీ ఎంపీటీసీ సంకురు బుజ్జిబాబు, పార్టీ గ్రామ కన్వీనర్ తమ్మా శివారెడ్డి, ఉప సర్పంచ్ బాబుసాహెబ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



జిల్లా వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్



కఠెవరంలో కేక్ కట్ చేసిన జెడ్పీటీసీ సభ్యురాలు ఉమాప్రణతి

రాష్ట్రంలో సంస్కరణలకు నాంది పలికిన సీఎం జగన్

- మున్సిపల్ ఛైర్మపర్సన్ రాధిక
- 27,40వ వార్డులోవ వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం



27వ వార్డులో బుక్‌లెట్ ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ రాధిక

తెనాలిఅర్బన్: రాష్ట్రంలో నూతన సంస్కరణలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాంది పలికరాని మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పేర్కొన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని 40వ వార్డులో గురువారం సాయంత్రం ఐతానగర్-2 సచివాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా తమ ప్రభుత్వం విద్య, వైద్యశాఖలలో అనేక మార్పులు తీసుకువచ్చిందన్నారు. తన వార్డులో రూ.25.02 కోట్ల సంక్షేమాన్ని అందించినట్లు తెలిపారు. సచివాలయంలో సంక్షేమ పథకాల లబ్ధిదారుల బోర్డులు, ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు అవసరం అనే బుక్‌లెట్‌ను చైర్‌పర్సన్ రాధిక ఆవిష్కరించారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ క్లస్టర్-2 అధ్యక్షుడు షేక్ దుబాయ్‌బాబు, మున్సిపల్ మేనేజర్ అప్పలరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు వేజండ్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

+ వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని 27వ వార్డు మాధాలవారి వీధి సచివాలయం వద్ద గురువారం ఉదయం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక మాట్లాడుతూ.. 27వ వార్డులో ఇప్పటి వరకు రూ.25.75 కోట్ల సంక్షేమాన్ని అందించినట్లు తెలిపారు. సంక్షేమ పథకాల బోర్డులు, బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. మార్కెట్ యార్డు డైరెక్టర్ రావి ప్రశాంతి, వైఎస్సార్‌సీపీ నాయకులు రావి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేటి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాలు

తెనాలిఅర్బన్: తెనాలి పట్టణ పరిధిలోని 28, 29 వార్డులలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.జశ్వంతరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 28వ వార్డు చెంచుపేట-1 సచివాలయం వద్ద ఉదయం 11 గంటలకు, 29వ వార్డు సుల్తానాబాద్ సచివాలయాల వద్ద మధ్యాహ్నం 3గంటలకు సభలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

పట్టపగలు ఇంటిలో చోరీ

6 సవర్ల బంగారం, రూ. 1.50 లక్షల నగదు అపహరణ

తెనాలిరూరల్: తెనాలిలో పట్టపగలు చోరీ జరిగింది. ఇంటికి తాళం వేసి గంటన్నర సమయంలో తిరిగి వచ్చేసరికి బంగారు ఆభరణాలు, నగదు అపహరణకు గురైనట్లు బాధితులు వాపోయారు. సేకరించిన వివరాల మేరకు.. పట్టణ బాలాజీరావు పేటకు చెందిన ఎం. గాంధీ కుటుంబం గురువారం మధ్యాహ్నం నాజరుపేటలోని బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లింది. సుమారు 12.30 గంటలకు ఇంటికి తాళం వేసి మధ్యాహ్నం రెండు గంటలకు తిరిగి వచ్చారు. ఈ లోగా తాళం పగులగొట్టి ప్రవేశించిన దుండగులు ఇంట్లో ఉంచిన బంగారు ఆభరణాలు, నగదు అపహరించుకెళ్లారు. బాధిత కుటుంబం పోలీసులను ఆశ్రయించింది. రాత్రికి గుంటూరు నుంచి వచ్చిన క్లూస్ టీం ఆధారాలను సేకరించింది. త్రీ టౌన్‌పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. సుమారు ఆరు సవర్ల బంగారు ఆభరణాలు, రూ. 1.50 లక్షల నగదు అపహరణకు గురైందని బాధిత కుటుంబం పోలీసులకు తెలిపింది.

మురుగు కాల్వలను ప్రతిరోజు శుభ్రపరచాలి

తెనాలిఅర్బన్: మురుగు కాల్వలను ప్రతిరోజు బాగు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక ఆదేశించారు. ఆరోవ వార్డులో గురువారం ఉదయం ఆమె పర్యటించి వార్డులో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. వార్డులో కాల్వలను శుభ్రం చేయడం లేదని, మురుగు అంతా కాల్వల్లో పేరుకపోయి ఉందని టీడీపీ ఆరోవ వార్డు కౌన్సిలర్ కొర్రపాటి లక్ష్మి చైర్ పర్సన్‌కు తెలిపారు. దీనిపై స్పందించిన ఆమె సమస్యలన్ని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వార్డులో మురుగు కాల్వలపై ఉన్న రాళ్లను తొలగించారు. ఆమె వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు తాడిబోయిన రమేష్, టీడీపీ నాయకులు కొర్రపాటి శ్రీను, ఎస్పీ సుధాకర్, ఏతః ఫణీ, తదితరులు ఉన్నారు.

పాఠశాల విద్యలో డిజిటల్ విప్లవం

విద్యార్థులకు ట్యాబుల పంపిణీలో ఎమ్మెల్యే శివకుమార్



ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, మధ్య తరగతి విద్యార్థులను ప్రపంచస్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దటమే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యలో డిజిటల్ విప్లవాన్ని తీసుకొచ్చారన్నారు. స్థానిక చెంచుపేటలోని కోగంటి శివయ్య మున్సిపల్ హై స్కూలులో గురువారం 8వ తరగతి విద్యార్థులకు 2వ విడత ట్యాబ్‌లను ఎమ్మెల్యే శివకుమార్ పంపిణీ చేశారు. రాష్ట్రంలోని విద్యార్థులందరికీ ఒక మేనమామలా సీఎం వైఎస్ జగన్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చారని చెప్పారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు అత్యున్నతమైన డిజిటల్ విద్యను అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కాగా, ఒకే ఒక్క సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక మాట్లాడుతూ.. మీ జగన్‌మామ ఇచ్చిన ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకుని విద్యలో ఉత్తమ ఫలితాలను సాధించాలని విద్యార్థులను కోరారు. ఎంఈఓ డాక్టర్ మేకల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెనాలి మండలంలో 551, అర్బన్‌లో 871 చొప్పున మొత్తం 1,422 మంది 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు మంజూరైనట్లు చెప్పారు. వార్డు కౌన్సిలరు గోగిరెడ్డి మానసారెడ్డి, ఎంఈవో-2 జయంత్‌బాబు, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్లు ఆర్.జ్యోత్స్న, రావి ప్రశాంతి, ప్రధానోపాధ్యాయుడు కె.రాజారెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లస్టర్-2 అధ్యక్షుడు షేక్ దుబాయ్‌బాబు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

తెనాలిటౌన్: మిచాంగ్ తుపాను ప్రభావంతో వరి పంటసాగు చేస్తూ నష్టపోయిన కౌలు రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. కొలకలూరులో సచివాలయ సెక్రటరికి గురువారం వినతి పత్రం అందజేశారు. కౌలు రైతులకు ఎకరానికి రూ.25వేలు చెల్లించాలని, ప్రభుత్వం నిబంధనలు సడలింపు చేయాలని కోరారు. కౌలు రైతులు బొద్దులూరి సుబ్బారావు, గుంపెన శివశంకర్, తులాబంధుల శ్రీనివాసరావు, కె.గోగారిన్, కడియాల కృష్ణారావు, కె.రవి, నాగరాజు, శ్రీహరి పాల్గొన్నారు.

భోజనం ప్యాకెట్లు పంపిణీ

తెనాలిఅర్బన్: శ్రీ సాయిప్రసాదం సేవా సమితి ఆధ్వర్యంలో చినరావూరు డొంక రోడ్డులోని పేదలకు గురువారం భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు లక్కరాజు సాయి మాట్లాడుతూ ప్రతి గురువారం పట్టణంలోని వివిధ కాలనీల్లో భోజనం ప్యాకెట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు సురేష్ ఉన్నారు.

గంజాయి విక్రేత అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న సీఐ శ్రీనివాసరెడ్డి, పక్కన ఎస్ఐ వెంకటేశ్వర్లు

తెనాలిరూరల్: గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. రూరల్ పోలీస్ స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రూరల్ సీఐ కె. శ్రీనివాసరెడ్డి వివరాలు వెల్లడించారు. తెనాలి మండలం ఖాజీపేట గ్రామం వద్ద పోలీసులు తనీఖీలు నిర్వహిస్తుండా.. నందివెలుగుకు చెందిన తన్నీరు అనిల్ కుమార్ అనుమానాస్పదంగా కనబడడంతో అతన్ని తనిఖీ చేశారు. అతని వద్ద 745 గ్రాముల గంజాయి లభించింది. అదుపులోకి తీసుకుని విచారించగా విశాఖపట్నం సమీపంలోని పాడేరు నుంచి గంజాయి తీసుకువచ్చి తెనాలి పరిసర ప్రాంతాలు, దుగ్గిరాలలో విక్రయిస్తున్నట్లు తెలిపాడు. నిందితుడిని అరెస్ట్ చేసి, కోర్టులో గురువారం హాజరుపరిచారు. కాగా అనిల్‌కుమార్‌తో కలసి పాడేరు వెళ్లి గంజాయి తీసుకువచ్చిన వారిని, ఇతని వద్ద కొనుగోలు చేసిన వారితో పటు పాడేరులో విక్రయించిన వ్యక్తిని అరెస్ట్ చేయాల్సి ఉందని సీఐ తెలిపారు. సమావేశంలో ఎస్ఐ సీహెచ్. వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఏసుక్రీస్తు ప్రేమతత్వాన్ని అలవర్చుకోండి

ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్



క్రిస్మస్ కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్, చైర్‌పర్సన్ రాధిక



సెమీ క్రిస్మస్ వేడుకల్లో బిషప్ భాగ్యయ్య, ఫాదర్ థామస్



క్రీస్తు పుట్టుక నాటికలోని ఒక సన్నివేశం



కేక్ కట్ చేస్తున్న చిట్టిబాబు, కృష్ణకుమార్

తెనాలిఅర్బన్: ఏసుక్రీస్తు బోధించిన ప్రేమతత్వాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. తెనాలి వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను నూకల రామకోటేశ్వరరావు కల్యాణ మండపంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నిన్నువలే నీ పొరుగు వారిని ప్రేమించమన్నా బైబిల్ వాక్యాన్ని అందరూ ఆచరించాలని సూచించారు. ఇలా చేయడం వలన కలహాలు, విభేదాలు తొలగిపోతాయని చెప్పారు. తెనాలిలో క్రైస్తవులకు సమాధుల తోట లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముందుగా దైవ సేవకులు బిషప్ సుధీర్‌కుమార్, రెవరెండ్ భానుప్రసాద్ వాక్య పరిచర్య చేశారు. క్రిస్మస్ ట్రీ లైటింగ్‌ను మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక ప్రారంభించారు. కేక్‌ను దైవ సేవకులతో కలసి ఆయన కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పలువురు క్రైస్తవ గీతాలకు నృత్యాలు చేశారు. దైవజనులను ఘనంగా సన్మానించి నూత వస్త్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అత్తోట నాగవేణి, మాజీ చైర్మన్ ఖలేదా నసీం, ఎంపీపీ ధర్మరాజుల చెన్నకేశవులు, మాజీ ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, పాస్టర్ బ్రదర్ ఆనందన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

బాల ఏసు ప్రతి ఒక్కరికి హృదయాల్లో ఉదయించాలి

తెనాలిటౌన్: పాపులను రక్షించడానికి ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చారని, బాల ఏసు ప్రతి ఒక్కరికి హృదయాల్లో ఉదయించాలని గుంటూరు మేత్రాసన పీఠాధిపతులు, బిషప్ చిన్నాబత్తుని భాగ్యయ్య పేర్కొన్నారు. రూరల్ మండలం కొలకలూరులోని జూబిలీ ఇంగ్లీషు మీడియం స్కూల్లో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. వేడుకల్లో ముఖ్యఅతిథిగా బిషప్ భాగ్యయ్య, కొలకలూరు విచారణ గురువు ఫాదర్ థామస్ సాగర్ తంబి పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్‌ను బిషప్ కట్ చేశారు. స్కూల్ ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఏర్పాటు చేసిన పశువుల పాకను ఆశీర్వదించారు. అనంతరం జరిగిన సభలో బిషప్ భాగ్యయ్య మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటారని తెలిపారు. తనను తాగు తగ్గించుకొనువాడు హెచ్చింపబడుతాడని ప్రేమామయుడైన క్రీస్తు బోధించారన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీస్తు జననం స్కిట్‌లు విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ లీనా, కరస్పాండెంట్ సిస్టర్ కరోలిన్, సిస్టర్ విజేలియా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

తెనాలిఅర్బన్: సెమీ క్రిస్మస్ వేడుకలను బుర్రిపాలెం రోడ్డులోని మాంటిస్సోరి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఫాదర్ అనిల్ ముఖ్య అతిథిగా పాల్గొని వాక్య పరిచర్య చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ జేమ్స్ మోర్లే మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రపంచ వ్యాప్తంగా జరిగే పండగలో క్రిస్మస్ ఒకటి అని పేర్కొన్నారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ విజయకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌లో..

తెనాలిఅర్బన్: సుల్తానాబాద్‌లోని కుమార్ పంప్స్ ఇండస్ట్రీస్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కుమార్ పంప్స్ ఉద్యోగులు కొత్త కృష్ణకుమార్, గడ్డిపాటి చిట్టిబాబులు పాల్గొని, అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. పాస్టర్ చిలుమూరి నతానియేల్ క్రీస్తు సందేశాన్ని అందించారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వాసుదేవుడు, సత్యనారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

మూడు లారీలకు జరిమానా

తెనాలిరూరల్: అధిక లోడుతో వెళ్తున్న లారీలను స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు గుర్తించి, జరిమానా విధించారు. దుగ్గిరాల మండలం పెదకొండూరు వద్ద ఎస్ఈబీ తెనాలి ఇన్‌స్పెక్టర్ ఏవీ చలం, సిబ్బంది గురువారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. మూడు లారీలు అధిక లోడుతో వెళ్తుండటాన్ని గుర్తించారు. ఒక లారీకి రూ. 22 వేలు చొప్పున జరిమానా విధించారు.

తెనాలి సబ్‌కలెక్టర్‌గా ప్రఖర్ జైన్

వైకుంఠపురం దర్శించి.. బాధ్యతలు చేపట్టి..



తెనాలి: తెనాలి సబ్‌కలెక్టర్‌గా ఐఏఎస్ అధికారి ప్రఖర్ జైన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ సబ్ కలెక్టరుగా చేసిన గీతాంజలి శర్మ రాష్ట్ర వార్డు/గ్రామ సచివాలయాల అడిషనల్ డైరెక్టర్‌గా బదిలీ అయిన విషయం తెలిసిందే. ఆ స్థానంలో 2021 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి ప్రఖర్ జైన్‌ను ప్రభుత్వం నియమించింది. ఆయన స్వస్థలం ఉత్తరప్రదేశ్. ఐఏఎస్‌కు ఎంపికయ్యాక, తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో ఏడాదిపాటు అసిస్టెంట్ కలెక్టరుగా చేశారు. శిక్షణలో భాగంగా కొంతకాలం న్యూఢిల్లీ, గుంటూరులో పనిచేశారు. 115 ఏళ్ల చరిత్ర కలిగిన తెనాలి సబ్‌కలెక్టర్ కార్యాలయానికి 96వ అధిపతి అయ్యారు. తెనాలి వచ్చిన వెంటనే ఉదయం 10 గంటల ప్రాంతంలో స్థానిక వైకుంఠపురంలో గల శ్రీలక్ష్మీపద్మావతి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి దర్శనం చేసుకున్నారు. ఆ తర్వాత బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, సబ్‌కలెక్టర్‌గా ఇదే తన తొలి పోస్టింగ్‌గా చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని లలితపూర్ స్వస్థలంగా చెప్పారు. డివిజన్‌లోని అన్ని మండలాలను సందర్శించి స్థానిక సమస్యలు అర్థం చేసుకుంటానని చెప్పారు. తనకన్నా ముందు పనిచేసిన అధికారులు చేసిన మంచి పనులను కొనసాగిస్తానని చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలు, వీటితోపాటు రానున్న ఎన్నికల నిర్వహణ బాధ్యత కూడా తనపై ఉందన్నారు. అందరి సహకారం లభిస్తుందని ఆశిస్తున్నట్టు చెప్పారు. తొలుత తెనాలి మండల తహసీల్దార్ కె.రవిబాబు, కొల్లిపర తహసీల్దార్ జి.నాంచారయ్య సబ్‌కలెక్టర్ కార్యాలయ డీఏవో వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు నూతన సబ్‌కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.